క్లుప్తంగా

ఆలయ పునర్నిర్మాణానికి దాతల చేయూత


చెక్కులు అందజేస్తున్న దాతలు

వర్ధన్నపేట: మండలంలోని ఇల్లంద గ్రామంలోని ఆలయంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయ పునర్నిర్మాణానికి దాతలు చేయూత నందించారు. గురువారం శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణానికి సుమారు రూ.3 లక్షలు అవసరం ఉండగా.. రూ.10,0,116 గ్రామ సర్పంచ్ సుంకరి సాంబయ్య తన తండ్రి జ్ఞాపకార్థంగా అందించారు. వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు తన తండ్రి జ్ఞాపకార్థం రూ.50,116, వరంగల్ వైశ్య సంఘం ఫెడరేషన్ అధ్యక్షుడు పుల్లూరు మధు రూ.50,116 చెక్కులు నిర్వాహకులకు అందజేశారు. మిగతా నిధులు దాతల ద్వారా సేకరించి ఆలయాన్ని పునర్నిర్మిస్తామని నిర్వాహకులు తెలిపారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎంపీ పరామర్శ

వర్ధన్నపేట: మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త నిమ్మ బోయిన పైడి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. గురువారం వరంగల్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిరిసిల్ల రాజయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు అన్మిరెడ్డి కృష్ణారెడ్డి, సమ్మెట సుధీర్, బచ్చు గంగాధర్, సమ్మెట శ్రీనివాస్, అన్మిరెడ్డి నారాయణరెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్, గుంటి కుమార్, సట్ల సదానందం తదితరులు ఉన్నారు.

ఆటోలు ఢీ.. ముగ్గురికి గాయాలు

సంగెం: ముందు వెళ్తున్న ఆటో అకస్మాత్తుగా కుడి వైపునకు తిప్పడంతో వెనుక వస్తున్న ఆటో ఢీకొని ముగ్గురికి గాయాలయ్యాయి. నెక్కొండ మండలం చంద్రుగొండకు చెందిన సంగిని దేవేందర్ తన ఆటోలో నెక్కొండ నుంచి ప్రయాణికులను ఎక్కించుకుని వరంగల్‌కు వెళ్తున్నాడు. సంగెం మండలం గవిచర్ల దాటిన తర్వాత కట్టుకాలువ వద్ద వర్ధన్నపేట మండలం నల్లబెల్లికి చెందిన బిర్రు రాజయ్య ఆటోను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ అకస్మాత్తుగా నిర్లక్ష్యంగా కుడివైపునకు తిప్పాడు. వెనకాలే వస్తున్న దేవేందర్ ఆటో రాజయ్య ఆటో ముందు టైరుకు తగిలి బోల్తా కొట్టింది. ఈఘటనలో డ్రైవర్ దేవేందర్‌తో పాటుగా జాటోత్ బాలు, రాచమల్ల రాజేశ్‌కు గాయాలయ్యాయి. గాయపడిన దేవేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై భరత్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



సంగెం: మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన కొలువుల నీల ఇటీవల ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్, సూర్య ట్రస్ట్ చైర్మన్ గజ్జి విష్ణు, సూర్య హాస్పిటల్ ఎండి.డాక్టర్ సురేశ్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

గీసుకొండ: మండలంలోని బొడ్డుచింతలపెల్లి, గీసుకొండ, రాంపురం, మనుగొండ, చంద్రయ్యపల్లి, కొనాయమాకుల, అనంతారం గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల వారితో శుక్రవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరగోని రాజ్‌కుమార్, చల్లా వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. దస్రుతండా సమీపంలోని రచన కన్వెన్షన్ హాల్‌లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సమ్మేళనం కొనసాగుతుందని, ఆయా గ్రామాల వారు తప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు.

ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభం

ధర్మసాగర్ : మండలంలోని మల్లక్‌పల్లి గ్రామంలోని వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ కాలేరు కరంచంద్ సోదరులు, వారి తల్లిదండ్రులు మణమ్మ-భద్రయ్య జ్ఞాపకార్థం నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మునిగెల రాజు, ఎంపీటీసీ బీంరెడ్డి కరుణాకర్‌రెడ్డి, నాయకులు వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి: కొత్తూరులో సీతారాముల కల్యాణం జరిపిస్తున్న గ్రామస్తులు


గీసుకొండ: కొనాయమాకుల రామనామ క్షేత్రంలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు


నర్సంపేట: రామాలయంలో స్వామివారి కల్యాణంలో పాల్గొన్న బీజేపీ నాయకులు


వర్ధన్నపేట: ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య


పర్వతగిరి: పర్వతాల శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



పర్వతగిరి: మండల కేంద్రంలోని శ్రీసీతారామ దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


దుగ్గొండి: కేశవాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


నర్సంపేట: శ్రీసీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు


నర్సంపేట రూరల్: మాధన్నపేట చెరువు కట్టపై స్వామివారి కల్యాణ వేడుకల్లో పాల్గొన్న భక్తులు


నర్సంపేట: అయ్యప్పస్వామి దేవాలయంలో కల్యాణ వేడుకలు

ఘనంగా రాములోరి కల్యాణం

ఊరూరా పండుగ వాతావరణం

నర్సంపేట, పరకాల, వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రాలు, పలు గ్రామాల్లో గురువారం శ్రీసీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఆంజనేయస్వామి, సీతారామచంద్రుల ఆలయాలు రామనామ స్మరణతో మార్మోగాయి. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలను మేళతాళాలతో ఊరేగించారు. కల్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వైభవోపేతంగా వేదపండితులు కల్యాణ తంతు జరిపించారు. ప్రముఖులు పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సీతారాముల కల్యాణం సందర్భంగా ఆలయాల్లో భక్తులకు బెల్లం పానకం పోశారు. తీర్థ ప్రసాదాలు అందించారు. అన్నదానాలు చేశారు. కొన్ని చోట్ల స్వామి, అమ్మవార్లకు భక్తులు కట్నకానుకలు చదివించారు.

– సాక్షి నెట్‌వర్క్


గీసుకొండ: స్టేషన్ చింతల పెల్లి రామాలయంలో..


నెక్కొండ: ఆంజనేయస్వామి ఆలయంలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


సంగెం: గవిచర్లలో కల్యాణానికి హాజరైన పాట్నా హైకోర్టు మాజీ జడ్జి లింగాల నర్సింహారెడ్డి


చెన్నారావుపేట: పాత మగ్దుంపురంలో కల్యాణ వేడుకల్లో పాల్గొన్న భక్తులు


నల్లబెల్లి: ఉత్సవ విగ్రహాలను తీసుకెళ్తున్న భక్తులు


వర్ధన్నపేట: సీతారాముల కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు


నర్సంపేట: శ్రీశివాంజనేయస్వామి దేవాలయంలో సీతారామచంద్రస్వామి వారి కల్యాణ వేడుకలు


నర్సంపేటరూరల్: సర్వాపురంలో విగ్రహాల్ని తీసుకొస్తున్న గౌడ సంఘం అధ్యక్షుడు శీలం వీరన్న దంపతులు


గీసుకొండ: బసవేశ్వరాలయం వద్ద పూజల్లో సీఐ రాజు, ఎస్‌ఐ వెంకన్న


నెక్కొండ: రామలింగేశ్వరాలయంలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు యమునారంజిత్‌రెడ్డి


ఖానాపురం: కల్యాణ తంతులో తాళిని చూపుతున్న అర్చకులు

ఇంటింటికీ జెండాల పంపిణీ


జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఖానాపురం: మండలంలోని మంగళవారిపేటలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఇంటింటికీ 'ఓం' జెండాల పంపిణీని బీజేపీ నాయకుడు రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈసందర్భంగా గ్రామంలోని వీధుల్లో నిర్వహించిన ర్యాలీలో జై శ్రీరామ్ నినాదాలు మార్మోగాయి. శోభాయాత్రలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్, ఆబోతు రాజుయాదవ్, రజినీకాంత్, రాధాకృష్ణ, లింగబత్తుల యాకసాయన్న పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయం: పెద్ది


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ: గత ప్రభుత్వాల పట్టింపు లేని కారణంగా అభివృద్ధికి నోచుకొని గిరిజన తండాలకు మౌలిక సదుపాయాలపై దృష్టి సారించి, అభివృద్ధే ధ్యేయంగా పాటుపడుతున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొల్లికొండలో గురువారం రూ. 2 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే పెద్ది శంకుస్థాపన చేశారు. బొల్లికొండ గుట్టపై కొలువుదీరిన సీతారామాంజనేయ ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణాన్ని ఎమ్మెల్యే తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గుట్టపైనున్న ఆలయానికి వెళ్లే మార్గానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు బొల్లికొండ గుట్ట నుంచి నంద్యా తండా వరకు నూతన బీటీ పనులను ప్రారంభించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జాటోతు రమేశ్‌నాయక్, జెడ్పీటీసీ లావుడ్యా సరోజ, సర్పంచ్ బానోతు శ్రీధర్, పీఏసీఎస్ చైర్మన్ జలగం సంపత్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, నాయకులు సూరం రాజిరెడ్డి, గుంటుక సోమయ్య, దొణికెన సారంగపాణి, భక్తులు తండావాసులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన సెర్ప్ ఉద్యోగులు


మంత్రి దయాకర్‌రావును సత్కరిస్తున్న సెర్ప్ ఉద్యోగులు

వరంగల్(పర్వతగిరి): సెర్ప్ ఉద్యోగులకు కొత్త పే స్కేల్ వర్తింపజేస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేసిన నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన సెర్ప్ ఉద్యోగులు వరంగల్ జిల్లా పర్వతగిరిలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కొత్త పేస్కేల్ వర్తింపజేసి జీఓ జారీ చేయడంలో కీలకంగా వ్యవహరించిన మంత్రికి బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏర్పాట్లు పరిశీలించిన బీజేపీ నాయకులు


బీజేపీ కార్యాలయంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న నాయకులు

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారం సమీపంలో నూతనంగా నిర్మించిన బీజేపీ జిల్లా కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించనున్నారు. కాగా.. ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఆ పార్టీ నాయకులు గురువారం పరిశీలించారు. ప్రారంభోత్సవ వేదికతో పాటు భోజన ఏరాట్ల గురించి తగిన సూచనలు చేశారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధికంగా ఈకార్యక్రమానికి తరలి రావాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, తూర్పు, పరకాల నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, విజయ్‌చందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు రాదారపు శివకుమార్, మల్లాడి తిరుపతిరెడ్డి, ముల్క ప్రసాద్, నిమ్మగడ్డ జాన్‌విక్రం పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల్ని వినియోగించుకోవాలి


చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

రాయపర్తి: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధిని సాధించాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎండీ నయీం, ఎండీ ఉస్మాన్, సర్పంచ్‌లు లేతాకుల సుమతియాదవరెడ్డి, గాదె హేమలతరవీందర్‌రెడ్డి, గుగులోతు రవినాయక్, కొమ్ము రాజు, బద్దం రంగారెడ్డి, బల్లెం యాదగిరి, చందు లింగన్న పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయండి



ధర్మసాగర్ : ఏప్రిల్ 3న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ దుబ్బుల కొలుపు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జునుగరి దుర్గయ్య కోరారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబ్బుల కొలుపు కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదని తెలిపారు. ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉచిత బీమా సదుపాయం కల్పించాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం ఏప్రిల్ 3న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తామని చెప్పారు. ధర్నాకు మండలంలోని దుబ్బుల కొలుపు కళాకారులందరూ హాజరు కావాలని కోరారు. సమావేశంలో సంఘం కాగజ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు భామిని రాజ్‌కుమార్, మంచిర్యాల జిల్లా, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బామండ్లపెల్లి పోషం, సభ్యులు రాజు, డోకె ప్రవీణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు బోగిరి సారయ్య, సొతకారి ఎర్రయ్య, సదానందం పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి


మాట్లాడుతున్న గంగారపు శ్రీనివాస్

ధర్మసాగర్ : తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించకుంటే రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీకి గుణపాఠం తప్పదని ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్ హెచ్చరించారు. మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశానికి గంగారపు శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడచినా బీజేపీ పెద్దలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి సరైన మెజార్టీ ఉన్నా వర్గీకరణ బిల్లుకు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇకనైనా వెంటనే పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న అన్ని ఎన్నికల్లోనూ మాదిగ, ఉపకులాల ప్రజలు బీజేపీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈనెల 31న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డు శాంతిసాగర్, సురుగూరి కమలాకర్, కొట్టె కళ్యాణ్, నీలం మహేందర్, చిలుక రాజు, మాచర్ల బాబు పాల్గొన్నారు.